# 'అవినీతి నిర్మూలనకు యువత నడుం బిగించాలి'



సదస్సును ప్రారంభిస్తున్న ముఖ్య అతిథులు

**హసన్‌పర్తి, నవంబరు 2 :** అవినీతి నిర్మూలనకు యువత నడుం బిగించాలని వివేకానంద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ వాల్యూస్ స్వామి శితికానంద అన్నారు. ఎర్రగట్టు గుట్ట వద్ద కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న విజిలెన్స్ వారోత్సల్లో భాగంగా శుక్రవారం జరిగిన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రతీ మనిషికి ధైవభక్తి, పాపభీతి కలిగి ఉండాలన్నారు. అమృతస్య పుత్ర, సత్యం, అహింస, ధర్మ అర్థ కామమోక్ష వీటి ద్వారా లంచగొండి తనాన్ని రూపు మాపవచ్చునన్నారు. మన దేశంలో ఒక శాతం మంది దేశ భక్తులున్నా దేశం ముందుకు వెళ్తుందన్నారు. మోక్షం లక్ష్యంగా ఉంటేనే ధర్మం సాక్షాత్కరిస్తుందని, తద్వారా సముచిత వ్యవస్థ ఏర్పడుతుందన్నారు. విద్య, ఆరోగ్యం అనే రెండు దేశానికి మూలస్తంభాల లాంటివన్నారు. అవినీతి రహితమైన సమాజం కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె.అశోక్‌రెడ్డి, పీజీసీఎల్ సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జె.ఆంజనేయులు, ఇంజనీర్ ఎం.రాంచంద్రం, కేవీ రఘుబాబు, ఐక్యూఏసీ ఇన్‌చార్జి వి.రామయ్య, కోఆర్డినేటర్లు అజిత్, ఎం.సునిల్‌కుమార్, సి.వెంకటేశ్, ఎం.నర్సింహరావు, దాసరోజు ప్రభాకరాచారి తదితరులు పాల్గొన్నారు.

# విద్య, ఆరోగ్యం దేశానికి మూలస్తంభాలు

**భీమారం, న్యూస్‌టుడే:** విద్య, ఆరోగ్యం దేశానికి మూల స్తంభాలని హైదరాబాద్‌కు చెందిన ఆర్.కె.మఠ్ స్వామి శితికానంద అన్నారు. హసన్‌పర్తి మండలం భీమారంలోని కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో ఇండస్ట్రీ ఇనిస్టిట్యూట్ ఇంటరాక్షన్ సెల్ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఇండియా ఆధ్వర్యంలో 'ఎరాడికేట్ కరప్షన్-బిల్డ్ న్యూ ఇండియా' అనే అంశంపై శుక్రవారం జరిగిన సెమినార్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రతి మనిషి దైవ భీతి-పాప భీతి కలిగి ఉండాలని సూచించారు. సంస్కృతి, జాతీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలన్నారు. పవర్ గ్రిడ్ కార్పొరేషన్ లిమిటెడ్ ఇండియా (పీజీసీఎల్ఐ) సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జె.ఆంజనేయులు మాట్లాడుతూ యువతరం స్వామి వివేకానందుడిని ఆదర్శంగా తీసుకుని అవినీతిని అంతం చేసేందుకు ఉద్యమించాలన్నారు. ఇంజినీర్ ఎం.రామచంద్రం, ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.వి.రఘుబాబు, ప్రొఫెసర్ వి.రామయ్య, ప్రొఫెసర్ సి.వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న స్వామి శితికానంద



హాజరైన విద్యార్థులు, అధ్యాపకులు

# అవినీతిని అంతం చేద్దాం

## కిట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డి

**భీమారం, అక్టోబర్30:** అవినీతిని అంతం చేద్దాం.. నవ భారతదేశాన్ని నిర్మించాలని కిట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ అశోక్‌రెడ్డి విద్యార్థులకు పిలుపునిచ్చారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని భీమారం కిట్స్ కాలేజీలో మంగళవారం 'అవినీతి నిరోధక వారోత్సవాలు–2018'పై అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో అయన మాట్లాడుతూ అవినీతి ఎక్కడ జరిగినా విద్యార్థులు వెంటనే స్పందించి అవినీతి నిరోధక శాఖ అధికారులకు సమాచారం అందించాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానంతో డిజిటల్ –ఆటోమేషన్ విధానాలను ఉపయోగించి అవినీతిని నిర్మూలించిడానికి విద్యార్థులు, యువత పూనుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు రామయ్య, శేషగిరి రావు, రఘుబాబు అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.




అవినీతిని అంతం చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు